హైదరాబాద్ వార్త



# ఆఫర్స్‌పేరుతో చీటింగ్...!

**-ఓల్డ్‌స్టాక్ అమ్మకం కోసం బడామాల్స్ అడ్డదారులు**
**-డిస్కౌంట్‌ల పేరుతో వినియోగదారులకు వల**
**-తక్కువ ధరకే ఎక్కువ వస్తువులంటూ ప్రచారం**
**-నాణ్యత లోపంతో మోసపోయామంటూ వినియోగదారుల గగ్గోలు**




**హైదరాబాద్, అక్టోబరు 4 ,ప్రభాతవార్త:** మహానగరంలో మాయగాళ్లకు కొదవ లేదు.ఎటువైపు నుండి ఎవడు దోచుకుపోతాడో తెలియదు. తక్కువ ధరకే ఎక్కువ వస్తువులు, బైవన్ గెట్‌వన్, భారీగా తగ్గింపులు అంటూ పలు మాల్స్,షోరూంలు వినియోగదారులకు వల వేస్తున్నాయి. వినియోగదారులను తమదుకాణాలకు రప్పించడం ఎలా ? వారిని ఎలా దోపిడీ చేయాలి? ఉన్నదంతా ఊడ్చేందుకు ఎటువంటి కసరత్తు మొదలు పెట్టాలి? ఇలా వివిధ కోణాలోల ఆలోచిస్తున్న మాల్‌లో ఏర్పాటైన దుకాణాలు,షోరూమ్స్ నిర్వాహకులు వినియోగదారులను వివిధ ఆఫర్ల పేరుతో ఆకట్టుకొని నిలువుదోపిడీ చేస్తున్నారు. నగరంలో డిస్కౌంట్‌లు,ఆఫర్లు పేరుతో వస్త్ర ప్రపంచంలో కొత్తదందా నడుస్తోంది. సూపర్ సేల్ ఆఫర్, ఫిఫ్టి పర్సెంట్ ఆఫర్, ఒకటి కొంటే మరొకటి ఉచితం అంటూ వినియోగదారులను ఆకర్షించి బురిడీ కొట్టిస్తున్నారు.ఆఫర్ల పేరుతో ఒకమోసమైతే..ఆఫర్లలో నాసిరకం సరుకుతోపాటు,గడువు ముగిసిన ఉత్పత్తులను వినియోగదారులకు అంటగట్టి చేతులు దులుపుకుంటున్నారు.పేరుమోసిన షాపింగ్‌మాల్‌లో ఆఫర్‌లో కొనుగోలు చేస్తే వారం తిరగక ముందే బట్టలు చినిగిపోయాయంటూ కర్మన్ఘాట్‌కు చెందిన రమేష్ గౌడ్ ప్రభాతవార్త ప్రతినిధితో వాపోయాడు. తమ కూతురు పుట్టిన రోజు సందర్భంగా గతవారం దిల్‌షుక్‌నగర్‌లోని ఓ బడా షాపింగ్ మాల్‌కు బట్టలను కొనుగోలు చేయడానికి వెళ్తే పలురకాల బట్టలను చూపించి వీటిపై ఆఫర్ ఉందని ఇవి కొనుగోలు చేస్తే 50శాతం డిస్కౌంట్ లభిస్తుందని సేల్స్‌బాయ్ చెప్పడంతో షాపింగ్‌మాల్‌పై నమ్మకంతో కొనుగోలు చేసినట్లు రమేష్ తెలిపాడు. సరిగా వారం తిరగకముందే ఆబట్టలు చినిగిపోవడంతో తనకు పాతస్టాక్ అంటగట్టారని గ్రహించి షాప్‌కు వెళ్ళి గొడవకు దిగాడు.దీనికి స్పందించి సదరు నిర్వాహకుడు మీరిచ్చిన డబ్బులకు ఇలాంటి బట్టలే వస్తాయంటూ గద్దించి చెప్పాడు. దీంతో చేసేదేమిలేక మిమ్ములి న నమ్మికొనుగోలు చేస్తే ఇలా మోసం చేస్తారా అంటూ నిర్వాహకులపై దుమ్మెత్తిపోశాడు రమేష్‌గౌడ్. ఇలా నగరంలో పలుషాపింగ్ మాల్స్‌లో నిరంతరం ఏదోరమైన మోసాలు జరుగుతూనే ఉన్నాయి.

## గమనించకుంటే అంతేసంగతి..

వినియోగదారులు సరిగ్గా గమనించకుంటే ఇలానే మోసపోవాల్సి వస్తుంది. వ్యాపారులు ఓల్డ్‌స్టాక్, డ్యామేజ్ బట్టలను అమ్మి చేతులుదులపు కుంటున్నారు. అయితే ఒకటి కొంటే మరొకటి ఉచితం దాంట్లో ఒకటి మంచిగానే ఉంటుంది.అందులో మరొకటి డ్యామేజ్ అయ్యిందో నాణ్యత లేనిదో అంటగట్టేస్తున్నారు. బట్టలు కొనుగోలు చేసే ప్రతి వినియోగదారుడు తాను చెల్లించిన ప్రతి రూపాయికి సంబంధించిన ప్రయేజనాన్ని పొందాలనుకుంటాడు. తాను ఖర్చుపెట్టిన దానికి అసాంతం ప్రయేజనాన్ని కోరుకుంటాడు. కానీ షాపింగ్‌మాల్స్ మోసాల వల్ల మోసపోవాల్సి వస్తుందని ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా వినియోగదారులను ఆకట్టుకునేందుకు పలు రకాల యాడ్స్ రూపంలో వివిధ మీడియాల్లో వస్తుండటంతో వాటిని నాణ్యమైనవిగా నమ్ముతున్నారు. కాబట్టి ఏవస్తువు కొనుగోలు చేసినా దాని నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేస్తే మోసపోకుండా ఉండే అవకాశం ఉందని,లేనిపక్షంలో ఆఫర్ల ముసుగులో దోపిడీకి బలికావాల్సి ఉందేనని పలువురు వినియోగదారుల ఫోరం సభ్యులు తెలుపుతున్నారు.

# ఆరు ఫ్లైఓవర్లు..నాలుగు అండర్‌పాస్‌లు

**-కెబిఆర్ పార్కు చుట్టూ రోడ్ల విస్తరణ పనులు**
**-రూ.826కోట్లతో నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**
**-మొదటిదశలో రూ.421కోట్ల వ్యయంతో పనులు**




**హైదరాబాద్, అక్టోబరు 4,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని కెబిఆర్ పార్కు చుట్టూ రోడ్ల విస్తరణకు అనుమతిచ్చింది. నాలుగు అండర్ పాస్‌లు, ఆరుఫ్లైఓవర్ల నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈమేరకు శుక్రవారం పరిపాలన అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం కెబిఆర్ పార్కుచుట్టూ ఆరుజంక్షన్ల అభివృద్ధికి ఆమోదం తెలిపింది. ఈమేరకు రూ.826 కోట్లు కేటాంచింది. రూ.421 కోట్లతో తొలిదశలో జూబ్లీహిల్స్ చెకపోస్టు వద్దనున్న పార్కు ఎంట్రన్స్ జంక్షన్లు అభివృద్ధి చేయనున్నారు. రెండోదశలో రోడ్‌నెంబర్ 45 జంక్షన్, ఫిల్మ్‌నగర్ జంక్షన్, మహారాజా అగ్రసేన్ , కాన్సర్ ఆసుపత్రి జంక్షన్‌ను అభివృద్ధి చేయనున్నారు. కాగా హైదరాబాద్ మహానగరానికి కెబిఆర్ పార్కు నడిబొడ్డుగా మారింది. నగరంలోని ప్రధాన ప్రాంతాలకు వెళ్ళాలంటే ఈపార్కు నుంచే వెళ్ళాలి. ముఖ్యంగా ఐటీకారిడార్‌లోని గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్‌సిటీ, కొండాపూర్, ఫైనాన్షియల్ డిస్టిక్ వంటి ప్రాంతాలను కలిపే ముఖ్య రహదారులు కెబిఆర్ పార్కు నుంచి ఉన్నాయి. దీంతో పలు ప్రాంతాలకు అనుసంధానంగా ఉన్న కెబిఆర్ పార్కు చుట్టుపక్కల రోడ్లన్నీ ఎప్పుడు రద్దీగా ఉంటాయి. జంక్షన్ వద్ద కిలోమీటర్ల మేరకు వాహనాలు బారులు తీరుతున్నాయి.ఈనేపథ్యంలో ట్రా ఫిక్ సమస్యకు చెక్‌పెట్టేందుకు కెబిఆర్ పార్కు చుట్టూ రోడ్ల విస్తరణను ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

**2ప్యాకేజీలుగా పనులు :**

కెబిఆర్‌చుట్టూ చేపట్టే పనులను 2ప్యాకేజీలుగా చేపట్టనున్నారు. ఫస్ట్‌ఫేజ్‌లో రూ.421కోట్లతో జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు ,కెబిఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ అభివృద్ధి చేయనున్నారు. రెండోప్యాకేజీలో రూ.405కోట్లతో రోడ్‌నెంబర్ 45 జంక్షన్, ఫిల్మ్ నగర్ ,మహారాజా అగ్రసేన్, క్యాన్సర్ ఆసుపత్రి జంక్షన్‌లో ప్రగతిపనులు చేపట్టనున్నారు.

**రెండు వరుసల్లో అండర్‌పాస్‌లు..**

జూబ్లీహిల్స్ చెప్‌పోస్ట్ జంక్షన్‌లో వైఆకారంలో అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. రోడ్‌నెంబర్ 45 నుంచి కెబిఆర్‌పార్కు , యూసఫ్‌గూడ వైపు అండర్‌పాస్ మార్గం ఉండనుంది. అలాగే కెబిఆర్ పార్కు ఎంట్రెన్స్ జంక్షన్ నుంచి రోడ్‌నెంబర్ 36 వరకు 4వరసల్లో ఫ్లైఓవర్ నిర్మించనున్నారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వరకు 2వరుసల అడర్‌పాస్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే కెబిఆర్ ఎంట్రన్స్ నుంచి పంజాగుట్టవైపు 3వరుసల అండర్‌పాస్‌లు కొత్తగా అందుబాటులోకి తేనున్నారు. అలాగే చెప్‌పోస్టు నుంచి పంజాగుట్టవైపు 3వరుసల్లో రహదారి, ఫిల్మ్‌నగర్ వైపు రెండు వరుసల్లో అండర్‌పాస్‌లు నిర్మించున్నారు. రెండోప్యాకేజీలో రోడ్‌నెంబర్ 45 జంక్షన్‌లో ఓఅండర్‌పాస్ ,మరోఫ్లైవంతెన రాబోతుంది. చెప్‌పోస్టు నుంచి రోడ్‌నెంబర్ 45వైపు 2వరసల్లో వంతెన రాబోతుంది. ఫిల్మ్‌నగర్ జంక్షన్‌లోనూ 2వరుసల్లో అండర్‌పాసులు, ఫ్లైవంతెనలు నిర్మించేందుకు ఆమోదం తెలిపింది.




# చార్మినార్ వద్ద బతుకమ్మ వేడుకలు





శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో పూజలు నిర్వహిస్తున్న జాతీయ బిజెపి మహిళా మోర్చ అధ్యక్షులు రాలు వనతి శ్రీనివాసన్,ఎంపి డి.కె.అరుణ



చార్మినార్ వద్ద జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు,బిజెపి మహిళా నాయకులు

**చార్మినార్,అక్టోబరు 4 ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.ఈ వేడుకల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం సమీపంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళా మోర్చ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాతీయ బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్,మహబూబ్‌నగర్ ఎంపి డి.కె.అరుణ,మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి,రాష్ట్ర బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలు శిల్పారెడ్డి,మహిళా మోర్చ అధికార ప్రతినిధి నిత్యా పారీక్‌తో పాటు పలువురు బిజెపి కార్పొరేటర్లు,నాయకులు పాల్గొన్నారు.కాగా హైదరాబాద్ పాతబస్తీకి విచ్చేసిన జాతీయ బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్,ఎంపి డి.కె.అరుణ చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం ట్రస్టీ శశికళ వారిని సన్మానించారు.



మహాలక్ష్మి అవతారంలో శ్రీ బల్కంపేట రేణుక ఎల్లమ్మ తల్లి

## 200 మంది పోకిరీలకు జైలుశిక్ష, జరిమానా..

**పంజగుట్ట, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** ఇటీవల నగరంలో జరిగిన గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం, ఊరేగింపు సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాలలో పోకిరీలు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు సీసీ కెమరాల ద్వారా షీటీమ్ పోలీసులు గుర్తించారు. వారిలో 200 మంది పోకిరీలు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు గురినతంచారు. వారిని షీటీమ్ పోలీసులు అదుసులోకి తీసుకుని శుక్రవారం కోర్టులో హాజరు పరిచారు.11 రోజులు గణేష్ చతుర్థశి వేడుకల సందర్భంగా ఖైరతాబాద్ బడా గణేష్,ఇతర రద్దీ ప్రాంతాలలో మహిళలకు రక్షణ కల్పించేందుకు షీటీమ్స్ చురుకుగా పనిచేశాయి.మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినందుకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన 996 మంది వ్యక్తులలో 200 మందిని కోర్టులో హాజరుపరచగా 1050 రూపాయల జరిమానాతో పాటు మూడురోజుల జైలు శిక్షను న్యాయస్థానం విధించింది. హైదరాబాద్ సిటీ పోలీసు యాక్ట్ ప్రకారం భహిరంగ ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించారని,వీడియో ఫొటోల ఆధారాలతో న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు.వీడియో సాక్ష్యాలు స్వాధీనం చేసుకోలేని మిగిలిన నేరస్థులకు కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. వారి ప్రవర్తన గురించి హెచ్చరించడమే కాకుండా క్రమమైన వ్యవధిలో సెషనల్‌లకోసం షీటీంలకు హాజరుకావాలని ఆదేశించారు. వీరంతో మున్ముందు ఇటువంటి చర్యలకు పాల్పడకుండా ఉండేందుకు షీటీంలు నిరంతరం పర్యవేక్షణలో ఉంటారు.అంతేకాకుండా వీరికి సైకాలజిస్టల పర్యవేక్షణలో కౌన్సిలింగ్ కూడా ఇవ్వనున్నారు.

## వాహనాలను వేలం వేస్తాం : నగర కమిషనర్ సివి ఆనంద్

**పంజగుట్ట, అక్టోబర్ 4 (ప్రభాతవార్త):** హైదరాబాద్ సిటీ పోలీసు ఆధ్వర్యంలో 1212 వదిలేసిన, క్లయిమ్ చేయని వివిధ రకాలైన వాహనాలు ఉన్నాయని ఈ వాహనాలను సిటీ పోలీసు యాక్టు ప్రకారం వేలం వేయనున్నామని నగర పోలీసు కమీషనర్ సివి ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాహనాలలో దేనిపైనైనా అభ్యంతరం లేదా హైపోథికేషన్ ఆసక్తి ఉన్న ఏ వ్యక్తి అయినా నగర పోలీసు కమీషనర్ కార్యాలయంలో ముందు దరఖాస్తును సమర్పించి ప్రకటన తేదీ నుండి ఆరు నెలల వ్యవధిలో వాహనాన్ని క్లెయిమ్ చేసుకోవాలని కోరారు.ఒక వేళ విఫల మైతే వాహనాలను వేలం వేయనున్నామని తెలిపారు.వాహనాల వివరాలు హైదరా బాద్ గోషామహల్‌లోని శివకుమార్‌లాల్ స్టేడియంలో ఉన్న ఆఫీసులో అందుబాటులో ఉన్నాయన్నారు, హైదరాబాద్ సిటీపోలీసు వెబ్‌సైట్‌లో కూడా వాహనాల వివరాలు అందుబాటులో ఉన్నాయని కమీషనర్ తెలిపారు.

## ఒ.యూలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న ప్రొఫెసర్లు

**తార్నాక, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** ఒ.యూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో హెచ్‌ఓ డి. విద్యాసాగర్ ఆద్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అలరించాయి. రంగురంగుల పూలతో బతుక మ్మలను తయారు చేసిన విద్యార్థులు, ప్రొఫెసర్లు బతుక మ్మ ఆడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ప్రొఫెసర్ మల్లేశం, ప్రొ. మంగు, డా. విద్యాసాగర్ మాట్లా డుతూ తమ డిపార్ట్‌మెంట్ 75వ వసంతాలు పూర్తి చేసుకు న్న సందర్భంగా అన్ని పండుగలను ఘనంగా జరుపుకుం టున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డా. శిరీష, సుశీ ల, శ్రీలత, డా.రమణారావు, డా. విజయేందర్ రెడ్డి, డా. యేసురత్నంతో పాటు పలువురు విధ్యార్థులు పాల్గొన్నారు.

## పిసిసి చీఫ్ మహేష్ కుమార్‌కు సన్మానం



పీసీసీ చీఫ్ మహేష్‌ను శాలువాతో సత్కరిస్తున్న శ్రీశైలంగౌడ్

**జీడిమెట్ల, అక్టోబర్ 4, ప్రభాతవార్త** నిజామాబాద్ పాత కలెక్టర్ గ్రౌండ్‌లో పీసీసీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తొలిసారి నిజామాబాద్‌కి విచ్చేసిన మహేష్ కుమార్ గౌడ్‌ను అభినందన సన్మాన సభలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, ఎంపీలు సురేష్ షెట్కార్, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రీదేవి అలంకారంతో అమ్మవారు దర్శనం

**చిక్కడపల్లి, అక్టోబరు 4 (ప్రభాతవార్త):** శ్రీదేవి శరన్నవ రాత్రోత్సవాలను పురస్కరించుకుని చిక్కడపల్లి శ్రీవారి ఆలయం వీధిలో నేతాజి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారు గాయత్రిదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆత్మబంధు, కల్యానందపీఠం పీఠాధ్యక్షులు బ్రహ్మశ్రీ ఆచార్య డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ వారి శిష్యబృందం నాగరాజుశర్మ, సాయినాథశర్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో నగర తెలుగుదేశం ప్రార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్, పలుస బాల్‌రాజ్‌గౌడ్, కందూరి కృష్ణ, వందన రాజగోపాల్, వికాస్‌చంద్‌జైన్, వలభ్ జైన్, సజ్జన్‌జైన్, పి.హరీష్ గుప్త, ఉదయ్‌కుమార్ గుప్త, అనీల్‌కుమార్, శరత్‌గుప్త, డి.చంద్ర మోహన్‌గౌడ్, పి.శివకృష్ణ గౌడ్, టి.నగేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మంటపాన్ని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా శనివారం అమ్మవారు అన్నపూర్ణాత్రిదేవి అలంకారంతో దర్శనమిస్తారు.

### గాయనీ, నటి బేబక్కకు 'నారీశక్తి' పురస్కారం ప్రదానం



నటి బేబక్కకు 'నారీశక్తి' పురస్కారం ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త:** ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళానిలయం అధినేతలు ఎ.సురేందర్, పుష్పలత సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలలో యూట్యూబ్ వంటలు, పాటలతో పేరును సంపాదించిన 'బెజవాడ బేబక్క'కు అభినందన సత్కార కార్యక్రమం శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ఈ సందర్భంగా ఆమెకు 'నారీశక్తి' పురస్కారం ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు హాజరై సత్కరించి ప్రసంగించారు. సామాజిక మాధ్యమ కాలంలో సినిమాలు, టీవీఛానల్స్‌కు ధీటుగా యుట్యూబ్‌లలో పలు విభిన్న అంశాలతో కళాకారులు, ప్రేక్షక ప్రశంసలు పొందుతున్నారని, బేబక్కగా పేరును సంపాదించిన గాయనిగా, నటిగానే కాక పలు రకాల వంటల తయారీని తన యూట్యూబ్ ఛానల్‌లో చూపిస్తూ వంటలక్కగా పేరు తెచ్చుకున్నారన్నారు. బేబక్క మాట్లాడుతూ సృజనశక్తి ఉంటే స్త్రీలు అబలలుకారని, ఇంటికే పరిమితం కారని నిరూపించుకోవచ్చన్నారు. సామాజిక మాధ్యమాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రతి స్త్రీకి అవకాశాలు తమ ప్రతిభ ప్రదర్శనకు ఉన్నాయన్నారు. చందు, ఆంజనేయులు, సినీ నిర్మాత మురళీధర్ తదితరులు పాల్గొన్నారు. తొలుత పలువురు నాట్యగురువుల శిష్యులు ప్రదర్శించిన విభిన్న ప్రక్రియలు నర్తించి ఆకట్టుకున్నారు.

### 'ముగురమ్మలు-అమ్మమ్మలు' ఆత్మీయ పురస్కారాల ప్రదానం



పురస్కారాలు ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త:** 'సిరసిజ' థియేటర్ ఫర్ విమెన్, లేఖిని రచయిత్రుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో 'ముగురమ్మలు-అమ్మమ్మలు' పేరుతో ఆత్మీయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళవేదికలో నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు అత్తలూరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం హాజరై దేవులపల్లి కృష్ణశాస్త్రి సతీమణి దేవులపల్లి రాజహంస పేరిట మనుమరాలు ఏర్పర్చిన పురస్కారాన్ని విఖ్యాత గాయనీ వేదవతి ప్రభాకరరావుకు, ఓలేటి పార్వతీశం తన అమ్మమ్మ కందుకూరి రామలక్ష్మి పేరిట ఏర్పర్చిన పురస్కారాన్ని విఖ్యాత సినీ రచయిత ముళ్ళపూడి వెంకటరమణ సతీమణి ముళ్ళపూడి శ్రీదేవికి, గుడిపాటి అన్నపూర్ణమ్మ ఆత్మీయ సత్కారాన్ని చిత్రకారిణి ప్రముఖ రచయిత్రి డాక్టర్ కె.లక్ష్మీరాఘవ తదితరులకు అందించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో వంశీ సంస్థల అధినేత డాక్టర్ వంశీ రామరాజు, గైనకాలజిస్ట్, ప్రముఖ రచయిత్రి, సంఘసేవకురాలు డాక్టర్ ఆలూరి విజయలక్ష్మి, ప్రముఖ రచయిత్రి డాక్టర్ ముక్తేవి భారతి, లేఖిని ఉపాధ్యక్షురాలు సర్వమంగళగౌరి, కార్యదర్శి కె.సరస్వతి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు నంది అవార్డుగ్రహీత, ప్రముఖ గాయనీ సురేఖామూర్తి అద్భుతంగా గానం చేశారు.

## డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన..



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, అక్టోబర్ 4, ప్రభాతవార్త**
గోల్నాక డివిజన్‌లో 7లక్షల నిధులతో డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు శుక్రవారం అంబర్‌పేట కాలేరు వెంకటేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి, కార్పొరేటర్ దూసరి లావణ్యాగౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యతలో రాజీ పడకుండా, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందజుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారి ఏఈ రోహిత్, స్థానిక ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామాయణ్ మేళా ప్రారంభం



ఎగ్జిబిషన్‌మైదానంలో రామాయణ్ మేళాను ప్రారంభిస్తున్న దృశ్యం

**గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** ప్రభాతవార్త: దేవిరన్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకునిరామాయణ 52వ మేళా ఉత్సవాలను రాజస్థాన్ ప్రగతి సమాజ్, ఎగ్జిబిషన్‌సొసైటి సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో పట్టస్థాపన, కవి సమేళ్ళనంతోపాటు పూజలను జస్మత్‌బాయ్‌పటేల్, బ్రిజ్‌గోపాల్ అసావాలుప్రారంభించారు. ముందుగా6వ తేదినుంచి 10వ తేది వరకు ఎకానమిక్ కమిటి ఆధ్వర్యంలో దాండియా కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మేళా నిర్వహకులు గోవింద్‌రాఠి, గిరిధర్‌లాల్‌డాగా, కె.నిరంజన్, బి.సురేందర్‌రెడ్డి, మనోజ్‌జైస్వాల్, సుమిత్‌రాఠి, అశ్విన్‌మార్గ్, వినయ్‌కుమార్, రమేష్‌కుమార్ లతోపాటు సొసైటి ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఆర్ట్స్‌కాలేజ్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తార్నాక, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ కళాశాల ఉమెన్ ఎంపవర్ మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. ప్రొఫెసర్లు, విద్యార్థులు కలిసి ఎంతో సంతోషంగా బతుకమ్మ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ డా. సిఎస్, స్వాతి, ఎఆర్. నివేదిత, డా. డి.జయశ్రీ, సరిత, అనిత, సునిత, పద్మ, సౌమ్మ, అపర్ణ, రేణుక, అఖిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మహిళల్లో సుహృద్భావాన్ని పెంచే బతుకమ్మ పండుగ

-తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు డా. అలేఖ్యపుంజాల

**రవీంద్రభారతి, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపరంగా తెలంగాణ ఆడబిడ్డలు, సకలజనులు, వర్గాలు ఏకత్వ స్ఫూర్తిని చాటుతూ జరుపుకునే ఈ బతుకమ్మ పండుగను 9రోజులపాటు కన్నుల పండుగగా నిర్వహించుకోవడానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేసిన సన్నాహాల్లో మూడవరోజు శుక్రవారం (ముద్దపప్పు బతుకమ్మ) రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఉదయం 10నుండి మధ్యాహ్నం 2వరకు బతుకమ్మ నేపథ్యంగా తెలంగాణ సాహిత్య అకాడమీ, భాషా సాంస్కృతికశాఖ సంయుక్త నిర్వహణలో కవిసమ్మేళనం; రాత్రి 6గంటల నుండి వసుమతి పరకాల బృందంచే రవీంద్రభారతి ప్రధాన మందిరంలో కాళి-భద్రకాళి పేరిణి నృత్యరూపకం ప్రదర్శనలు మిన్నంటాయి. తెలంగాణ కవయిత్రుల సమ్మేళనం తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ కవయిత్రుల సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు డా. అలేఖ్య పుంజాల ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి సమ్మేళనాన్ని ప్రారంభించి తెలంగాణ రాష్ట్రమొచ్చాక బతుకమ్మ పండుగ ప్రపంచమంతా తెలుసుకునేటట్లు ఆట పాటలతో విశ్వవ్యాప్తమైందని, బతుకమ్మ వేడుకల వల్ల స్త్రీల మధ్య సుహృత్ భావం వెల్లివిరుస్తుందని అన్నారు. బాలాచారి అధ్యక్షోపన్యాసంలో తెలంగాణకే ప్రత్యేక తలమానికమైన బతుకమ్మ



జ్యోతిప్రకాసనంచేసి బతుకమ్మ కవయిత్రుల సమ్మేళాన్ని ప్రారంభిస్తున్న అలేఖ్యపుంజాల, మామిడిహరికృష్ణ, బాలాచారి తదితర కవయిత్రులు

పండుగ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రమేర్పడడానికి క్రియాశీలకపాత్ర పోషించిందనగా డా. మామిడి హరికృష్ణ తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దమంటూ పండుగ వైశిష్ట్యాన్ని వివరించారు. ఈనాటి బతుకమ్మ కవయిత్రుల సమ్మేళనంలో నెల్లుట్ల రమాదేవి, డా. తిరునగరి దేవకీదేవి, డా. బండారు సుజాత శేఖర్, డా. సంధ్యా విప్లవ్, డి.కమల, బండారు విజయ, పోతన జ్యోతి, రావూరి వనజ, రాధా, ఝాన్సీ తదితర ప్రముఖ కవయిత్రులతోపాటు 50మంది పాల్గొని తమ తమ కవితాగానంతో మంత్రముగ్ధులను చేశారు. నాల్గవరోజు 5 శనివారం (నానబియ్యం బతుకమ్మ) రవీంద్రభారతి ప్రాంగణంలో రాత్రి 6గంటల నుండి యువతులు, మహిళలు బతుకమ్మ ఆటలు, పాటలతో ఉర్రూతలూగిస్తారని తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ తెలిపారు.

### బస్తీవాసుల సమస్యలను తెలుసుకున్న బిఆర్ఎస్ నేతలు

**గోషామహల్, అక్టోబర్ 4ప్రభాతవార్త:** గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని మూసినది పరివాహక ప్రాంతంలోని దేవినగర్, ఉప్పలమ్మ బస్తీ వాసులను మూసి సుందరీకరణ పేరిట నివాసాలను తొలగించడం ఎంతవరకు న్యాయమని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దశాబ్దాల తరబడి నివాసాలను ఏర్పాటు చేసుకుని జీవనంసాగిస్తున్న దేవినగర్, ఉప్పలమ్మబస్తీ వాసులను ప్రభుత్వ అధికారులు ఖాళీ చేయాలని బెదరించడం పట్ల తీవ్రంగా ఖండించారు. ఖాళీ చేయాలి లేదాబుల్డోజర్ సహాయంతో ఇండ్లను నేలమట్టం చేస్తామని భయాభ్రాంతులకు గురై సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకుని బాధితులకు అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులు, ఉండగా వాటిని వదిలి వేసిపేదలు నివాసం ఉన్న ఇండ్లను కూల్చివేయడం ఎంత వరకు సమంజసమన్నారు. కాంగ్రెస్ హయంలోనే పేదలుమూసి పరివాహక ప్రాంతంలో ఇండ్లను నిర్మించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### ఘనంగా సమాజ్‌వాదీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న దండుబోయిన నిత్య కళ్యాణ్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
సమాజ్‌వాదీ పార్టీ 32 వ ఆవిర్భావ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గ్రేటర్ హైదరాబాద్ సమాజ్‌వాది పార్టీ నేత దండు బోయిన నిత్యకళ్యాణ్ యాదవ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ డివిజన్‌లోని రోడ్‌నెంబర్5 దుర్గాభవాని నగర్ బస్తీలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కళ్యాణ్‌యాదవ్ మాట్లాడుతూ సమాజ్‌వాదీ పార్టీ ఆవిర్భావ దినోత్సవంతోపాటు దసరా పండుగ నేపథ్యంలో పేదల మధ్య వేడుకలను జరుపుకోవాలని ఉద్దేశ్యంతో తాము పేద మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్‌లో వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేస్తామని అలాగే తెలంగాణలో రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేస్తామన్నారు. అలాగే త్వరలోనే నగరవ్యాప్తంగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్‌యాదవ్ ఏవిధంగా అయితే విజయదుందిబి మోగించారో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అదే తరహా విజయాన్ని నమోదు చేసి సిఎంగా ప్రమాణస్వీకారం చేస్తారని ఆకాంక్షించారు. ఈసందర్భంగా బస్తీలోని 300మంది మహిళలకు చీరలుపంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ మాదిగ దండోరా ఫౌండర్ ప్రెసిడెంట్ నర్సింగ్‌రావు, బస్తీనేత శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులను చేపట్టడంలో ప్రభుత్వం అలసత్వం : ఎమ్మెల్యే తలసాని



జెండా ఊపి వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

**సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త**
అభివృద్ధి పనులను చేపట్టడంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం సనత్‌నగర్‌లోని కెఎల్ఎన్‌వై పార్కులో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యర్థాలను తరలించే వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. అదేవిధంగా పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. పార్కులోని ఓపెన్ జిమ్ పరికరాలు, చిల్డ్రన్స్ పార్కులో పరికరాల మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరారు. పార్కులో ఉన్న సమస్యలన్నింటికి సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే తలసాని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మీబాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ రజనీకాంత్, ఈఈ వెంకటనారాయణ, వాటర్‌వర్క్స్ జీఎం హరిశంకర్, డిడి చంద్రశేఖర్, ఏఎంఓహెచ్ చంద్రశేఖర్‌రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్‌రెడ్డి పార్కు అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాస్, గోపి, శ్రీనివాస్‌గౌడ్, సురేష్‌గౌడ్, రాజేష్, ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్‌లో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

### ఆరోగ్య భద్రతనిచ్చేది.. సిఎం సహాయనిధి



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

**పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 4, ప్రభాతవార్త**
పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటకు చెందిన టి.వెంకటేశ్వర్లు, కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లికి చెందిన ఎన్.లక్ష్మీనారాయణలకు ఆరోగ్య పరిస్థితి బాగోలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వెంకటేశ్వర్లు తండ్రి టి.బాలేశ్వరయ్యకు రూ.1,10,000, లక్ష్మీనారాయణ తండ్రి ఎన్.వీరరాజుకు రూ.2,75,000లకు ఎల్ఓసి మంజూరు కాగ, శుక్రవారం ఎమ్మెల్యే వివేకానంద లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూసే వారికి సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందన్నారు.

### ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు..



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న తేజ శ్రీనివాస్‌రెడ్డి దంపతులు

**నిజాంపేట్, అక్టోబర్ 4, ప్రభాతవార్త**
నిజాంపేట్‌లోని వెలసినటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజుగా అమ్మవారిని శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు అవతారాన్ని అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త తేజశ్రీనివాస్‌రెడ్డి సతీసమేతంగా ఆలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### వెలగని వీధిలైట్లు..పట్టించుకోని అధికారులు
### అంధకారంలో జర్నలిస్టు కాలనీ..

**నిజాంపేట్, అక్టోబర్ 4, ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 30వ డివిజన్ జర్నలిస్టు కాలనీలో గత నెల రోజులుగా అంధకారంగా దర్శనమిస్తుంది. కాలనీలో వీధిలైట్లు వెలగకపోవడంతో రాత్రి సమయంలో ప్రజలు బయటకు వెళ్లాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి తోడు వీధి కుక్కల బెడద అత్యధికంగా ఉండడంతో మరింత భయాందోళనలో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులకు అనేకమార్లు ఫిర్యాదులు చేసినా ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు అదే ధోరణి వ్యవహరించడంతో ప్రజలు రాత్రి అయిందంటే పాదాచారులు బయట నడవలేని పరిస్థితి ఎదుర్కొంది. మరోవైపు బతుకమ్మ సంబరాలు చేసుకుంటున్న తరుణంలో ఆయా వీధుల్లో వీధిలైట్లు వెలగకపోవడంతో చీకటోన్ల ఆడపడుచులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి జర్నలిస్ట్ కాలనీలో వీధిలైట్లు సకాలంలో మరమ్మతులు చేసి వెలుగులు నింపాలని స్థానికులు కోరుతున్నారు.

### దేవి శరన్నవ రాత్రుల సందర్భంగా అన్న ప్రసాద వితరణ

**తార్నాక, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** దేవి శరన్నవ రాత్రుల సందర్భంగా లాలాపేట్ మంజరి హాస్పిటల్ యజమాని డా. ఆంజనేయులు ఆధ్వర్యంలో వందలాది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటేష్ గౌడ్, శషి, రాముమర్మ, టీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి తధితరులు పాల్గొన్నారు.

### కరాటే శిక్షణ వల్ల ఆత్మ విశ్వాసం పెరుగుతుంది



కరాటే శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

**మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త :** కరాటేను నేర్చుకోవటం వల్ల ఆత్మ విశ్వాసం, శారీరక దారుఢ్యం అభివృద్ధి చెందుతాయని వారియర్స్ కరాటే గ్రాండ్ మాస్టర్ బాలిశ్వర్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లిలోని ఆప్కో కాలనీలో నూతనంగా వారియర్స్ కరాటే తరగతులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. కరాటే శిక్షణ ద్వారా విద్యలో బాగా రాణించవచ్చునని, ఆప్కో కాలనీ యాదవ్ భవనలో ప్రతీ రోజు ఉదయం ఆరు గంటలు నుంచి ఏడునన్నర గంటలు వరకు కరాటే శిక్షణను మాస్టర్ కృష్ణ నిర్వహిస్తారని ఆయన తెలిపారు. కాగా విద్యార్థులు నిర్వహించిన కరాటే ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వెంకటేష్, యాదవ్, , గిరి, గంజి వెంకటేష్, రాము యాదవ్, ఎల్లప్ప, సోమయ్య, నరేందర్, రవి, సూర్య కిరణ్, కరాటే మాస్టర్లు విక్రమ్, మల్లేష్, రవి పాల్గొన్నారు.

## మందకృష్ణ రేవంత్‌రెడ్డిపై కాదు..చంద్రబాబుపై ఉద్యమం చేయాలి

-ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:**
మందకృష్ణమాదిగ ఉద్యమం చేయాల్సింది తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిపై కాదని ఆంధ్రసిఎం చంద్రబాబుపై చేయాలని ఎస్సీకార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ2024 ఎన్నికలల్లో మందకృష్ణమాదిగ తెలుగు దేశం పార్టీకి ఓటువేయమన్నారని దీంతో ఏపీలో మాదిగల మద్దతుతో కూటమి ప్రభుత్వం ఏర్పడి చంద్రబాబు సిఎం అయ్యారన్నారు. ఆగస్టులో వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చిందని వర్గీకరణ అమలు చేయాలని వారిని అడగాలి కదా అని ప్రశ్నించారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపితో జతకట్టి కాంగ్రెస్‌పార్టీని ఓడించాలని రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కాకుండా ఊడాలని ఊరూరా తిరిగి ప్రచారం చేసిన మందకృష్ణకు రేవంత్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదన్నారు. అయినప్పటికీ మాదిగలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నప్రేమతో సిఎం రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్‌కమిటీ సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి తరుణంలో సిఎం రేవంత్‌రెడ్డిని విమర్శించడం ఏంటని..నువ్వుగెలిపించిన చెంద్రబాబును వర్గీకరణ అమలు చేయమని అడగటం చేకాదు కానీ ..కాంగ్రెస్ సర్కార్‌ను విమర్శించడంలో తన ఉద్దేశ్యమేంటో చెప్పాలన్నారు. వర్గీకరణ తీర్పువచ్చి రెండునెలలు గడుస్తున్నా ఇప్పటివరకు చంద్రబాబును ఎందుకు కలవలేదని మందకృష్ణను ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో నాయకులు వరప్రసాద్, రాపోలు రాములు, మల్లికార్జున్, నరసింహరావు, బోరెల్లి సురేష్, బొమ్మర సమ్మన్న, రాజు నక్క మహేష్, దేవరకొండ నరేష్, జోగు గణేష్, మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి తదితరులు

## రాష్ట్ర రవాణా శాఖ ఆదాయంలో 45.శాతం ఉమ్మడి రంగారెడ్డిదే

- జిల్లా ఉప రవాణా కమిషనర్ ఎం.చంద్రశేఖర్‌గౌడ్

**నార్సింగి, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** రాష్ట్ర రవాణా శాఖ ఆదాయంలో 45.శాతం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచే వచ్చిందని జిల్లా ఉప రవాణా కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మణికొండలోని రవాణా శాఖ కార్యాలయంలో రవాణా శాఖ అధికారులతో సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. రోడ్డు రవాణా భద్రత నిబంధనలు మరింత పకడ్బంధీగా వాహనదారులు పాటించేలా పని చేయాలని ఆదేశించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్, కార్లు, లారీలు, డిసిఎంలు తోలే వారు సీటు బెల్టులు విధిగా ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఓవర్ లోడ్‌తో, మద్యం తాగి వాహనాలు నడుపరాదని హెచ్చరించారు. వాహనదారులంతా రోడ్డు భద్రతా నిబంధనలు స్వచ్ఛందంగా పాటించాలని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా నుంచి రూ.802కోట్లు, మేడ్చెల్-మల్కాజిగిరి రూ.595 కోట్లు, వికారాబాద్ జిల్లా నుంచి రూ.39.కోట్లు మొత్తం ఉమ్మడి జిల్లా నుంచి రూ.1,436కోట్ల ఆదాయం వచ్చిందని వివరించారు. మొత్తం 33.జిల్లాల నుంచి రూ.3,195కోట్ల ఆదాయం వస్తే, అందులో ఉమ్మడి రంగారెడ్డి నుంచి 45.శాతం ఆదాయం రావడం జరిగిందన్నారు. త్రైమాసిక పన్నుల ద్వారా రూ.161కోట్లు, జీవిత కాలపు పన్నుల ద్వారా రూ.1,120కోట్లు, ఫీజుల ద్వారా రూ.21.కోట్లు, గ్రీన్‌టాక్స్‌ల ద్వారా రూ.10.కోట్లు, తనిఖీల ద్వారా రూ.32.కోట్లు మొత్తం రూ.1,436కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనదారులంతా వెంటనే చెల్లించాలని, లేని ఎడల తమ తనిఖీలలో పట్టుబడితే వాహనాలు సీజ్ చేస్తామని, భారీగా జరిమాన విధిస్తామని స్పష్టం చేశారు. 2024-25లో ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ లక్ష్యంను చేరుకుంటామని ఉప కమీషనర్ చంద్రశేఖర్‌గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాలకు చెందిన రవాణా శాఖ అధికారులు సుభాష్ చందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కిరణ్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, సుశీల్‌రెడ్డి, నవీన్, వాసు, కృష్ణవేణి, మున్నీ, అనూష, ఉపాసిని తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ అర్ధ వార్షిక ఆదాయ వివరాలు వెల్లడిస్తున్న ఉప రవాణా కమీషనర్ యం.చంద్రశేఖర్‌గౌడ్

## హైకోర్టులో హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే

**చార్మినార్, అక్టోబరు 4 ప్రభాతవార్త :**
రాష్ట్ర హైకోర్టు ఆవరణలోని న్యూ ఫైలింగ్ సెక్షన్ గ్రౌండ్ ఫ్లోర్‌లో నల్సా (న్యూఢిల్లీ) ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ హైదరాబాద్ ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, నిర్మాణ్ ఆర్గనైజేషన్ (ఎన్‌జిఒ)సహకారంతో శుక్రవారం ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్, బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే ప్రారంభించారు. గౌరవ అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ అభినంద కుమార్ షావిలి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ హైదరాబాద్ మెంబర్ సెక్రటరీ సిహెచ్ పంచాక్షరీ, తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ.నర్సింహ్మారెడ్డి, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.రవీందర్ రెడ్డి, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాకేష్ కుమార్ సహాయ్, నిర్మాణ్ సంస్థ సిఇఓ మయూర్ పట్నాలతో పాటు పలువురు పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో పలువురు రక్త దానం చేశారు. ఉస్మానియా ఆసుపత్రికి చెందిన డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.



రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే హైకోర్టులో మల్టీ స్పెషాలిటి హెల్త్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

## ఇంద్రారెడ్డి ఆశయ సాధన కోసం అహర్నిశలు పాటుపడతాం : కార్తిక్‌రెడ్డి



బండ్లగూడ కార్పోరేషన్‌లోని దర్గా ఖలిస్కాన్ వద్ద ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న బిఆర్ఎస్ నేతలు.

**నార్సింగి, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** నిరంతరం నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం పరితపించిన ప్రజానాయకుడు ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు అహర్నిషలు పాటు పడుతామని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి.కార్తిక్‌రెడ్డి పేర్కొన్నారు. బండ్లగూడ కార్పోరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం బండ్లగూడ కార్పోరేషన్ దర్గా కలిస్కాన్‌లో ఉన్న ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేసేందుకే ఇంద్రారెడ్డి రాజకీయంలోకి వచ్చారని, నమ్ముకున్న వారికి న్యాయం చేసేందుకు ఎంతకైనా తెగించిన నాయకుడి అడుగుజాడల్లో నడిచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎవరైనా ఈ రోజు చనిపోతే మరుసటి రోజూ మరిచిపోయే నేటి రోజుల్లో రెండు దశాబ్దాలవుతున్నా ఇంద్రారెడ్డిని నేటికీ మరువకుండా ఆయన జయంతి, వర్ధంతి వేడుకలను జరుపుకోవడం ప్రజల గుండెల్లో ఆయన స్థానంను తెలియజేస్తుందన్నారు. ఇంద్రన్న పిలుపు మేరకు యుక్తవయసులో రాజకీయంలోకి వచ్చిన వారే నేటికీ రంగారెడ్డి జిల్లాలోని అన్ని పార్టీల్లో కొనసాగుతున్నారని తెలిపారు. చాలా మంది ప్రజా ప్రతినిధులు అయ్యారని వివరించారు. ఇంద్రన్న చూపిన మార్గంలో నడిచి, ఆయన ఆశయ సాధనకు కష్టపడుతున్నామని కార్తిక్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కార్పోరేటర్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, సీనియర్ నేతలు డాక్టర్ నవాబ్ ముంతాజ్, సయ్యద్ ఖాజా పాల్గొన్నారు.

## రాంగ్‌రూట్లో ప్రయాణించకండి.... ప్రమాదాలకు గురికాకండి

-మహంకాళీ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఉపాశంకర్.

**బేగంపేట అక్టోబరు 4, ప్రభాతవార్త**
రాంగ్‌రూట్లో ప్రయాణించ కండి విలువైన మీ ప్రాణాలకు ప్రమాదాలు కొని తెచ్చుకోకండి. ఇతరులను ఇబ్బందులకు గురిచేయకండి అంటూ మహంకాళీ ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు వాహన దారులకు అవగాహన కల్పించారు. మహంకాళీ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఉపాశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహనా కార్యక్రమంలో ఏసీపీ ఎన్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాణిగంజ్ చౌరస్తాలో రాంగ్‌రూట్లో ప్రయాణిస్తే రూ 1000లు పెనాల్టీ విధిస్తామంటూ ప్ల కార్డులు ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు. శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్న 50వాహనాలపై కేసులు నమోదు చేసారు. మహంకాళీ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తరచూ రాంగ్‌రూట్లో ప్రయాణించే వారిని గుర్తించి కేసులు నమోదు చేయనున్నట్లు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఉపాశంకర్ హెచ్చరించారు.

## గజలక్ష్మీ అవతారంలో అమ్మ వారు

**బేగంపేట అక్టోబరు 4, ప్రభాతవార్త**
దసరా శరన్నరవ రాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు అమ్మ వారు గజలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో గజలక్ష్మీ అవతారంలో ఉన్న అమ్మ వారిని దర్శించుకునేందుకు భక్తులు ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన పూజలలో ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్‌రెడ్డి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన హోమంలో ఈ ఓ దంపతులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేద పండితులు వేణు మాధవశర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు రామతీర్థ శర్మ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా జంట నగరాలలోని వివిధ ప్రాంతాలతో పాటు సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మ వారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

## అలయ్ బలయ్‌కు విస్తృత ఏర్పాట్లు

-13న జరిగే కార్యక్రమంపై సమీక్ష

**చిక్కడపల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త:**
నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ప్రతి సంవత్సరం ఎంతో అట్టహాసంగా నిర్వహించే అలయ్ బలాయ్ వేడుకలకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మన్ బి.విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం రామ్‌నగర్‌లో జరిగే సమావేశంలో మాట్లాడారు. 13న జరగబోయే అలయ్ బలయ్ వేడుకలకు సంబంధించి సమీక్షించారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు ప్రేమ్‌సింగ్ రాథోడ్, వెంకటరమణి, టి.రాజశేఖరరెడ్డి, ఎస్.సురేందర్‌రెడ్డి, ఎస్.ప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ మర్డర్ కేసులో వీడుతున్న చిక్కుముడి

**పంజగుట్ట, అక్టోబర్ 4 (ప్రభాతవార్త):** జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో గత వారం వివాహిత హత్య సంచలనం రేపిన విషయం విదితమే. ఎల్లారెడ్డిగూడలో ఆర్ఎంపీ వైద్యుడిగా పనిచేస్తున్న ఉమామహేశ్వరరావు భార్య సుధారాణిని గుర్తు తెలియని వ్యక్తులు అతి కిరాతకంగా కత్తితో గొంతుకోసి హత్య చేశారు. దీంతో అదేరోజు రాత్రి సంఘటనా స్థలానికి వెంటనే చేరుకున్న పోలీసులు హత్య జరిగిన తీరును కూలంకుషంగా పరిశీలించారు. పశ్చిమ మండలం డీసీపీ, జూబ్లీహిల్స్ ఏసీపీ తదితరులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు మిస్టరీని త్వరితగతిన తేల్చాలని జూబ్లీహిల్స్ పోలీసులను ఆదేశించారు. పోలీసులు ఈ హత్య కేసును సవాల్‌గా తీసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు. వ్యక్తిగత కుటుంబ తగాదాలు ఏమన్నా ఉన్నాయా అనే కోణంలో కూడా మొదట దర్యాప్తు ప్రారంభించిన అధికారులకు మొదట్లో ఈ హత్య చిక్కుముడిగా అనిపించినా తర్వాత ఒక్కో ఆధారం లభించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. హత్య చేసిన వ్యక్తిని కూడా జూబ్లీహిల్స్‌పోలీసులు ఇప్పటికే దాదాపుగా గుర్తించినట్లు విశ్వసనీయ సమాచారం. హత్య జరిగిన సమయంలో చుట్టుపక్కల సీసీ కెమరాలో నిక్షిప్తమైన దృశ్యాలతో పాటు, మృతురాలి సెల్‌ఫోన్‌లో హత్యకు ముందు ఎవరెవరితో సంభాషించారనే విషయంతోపాటు పలు రకాలుగా జూబ్లీహిల్స్ పోలీసులు బృందంగా ఏర్పడి కేసులో నిజానిజాలు రాబట్టడానికి కృషి చేశారు.

### రాజ రాజేశ్వరి దేవాలయంలో ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి ,జూకంటి యాదగిరి,కాటపల్లి రాజేశ్వర రావు,తదితరులు

**మలక్‌పేట అక్టోబరు4,ప్రభాతవార్త :** మూసారాంబాగ్‌లోని శ్రీ దుర్గా రాజ రాజేశ్వరి త్రిశక్తి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.శుక్రవారం దేవాలయంలో లక్ష పుష్పార్చన పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున నిర్వహించారు.అదేవిధంగా డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి విచ్చేసి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దేవాలయం కమిటీ అధ్యక్షుడు జూకంటి యాదగిరి,ప్రధాన కార్యదర్శి కాటపల్లి రాజేశ్వర రావులు మాట్లాడుతూ.... అమ్మవారి శరన్నవరాత్రులను పురస్కరించుకొని ప్రతి రోజు ఒక్కొక్క అలంకారంతో అమ్మవారిని సుందరంగా అలంకరించి పలు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.కావున భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి ఆకుల విష్ణువర్ధన్ యాదవ్,కాసుల జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు మాఊరపు నరసింహ,బద్దం జంగారెడ్డి,సంయుకనత కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి,కార్యనిర్వాహక కార్యదర్శి విశాల్,ప్రధాన అర్చకులు దేశపతి నాగరాజు శర్మ,కిషన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ ఉత్సవాలు



సాయి చైతన్య కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు,విద్యార్థులు,తదితరులు

**మలక్‌పేట అక్టోబరు4,ప్రభాతవార్త :** తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ ఉత్సవాలు నిలుస్తాయని సాయి చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు పేర్కొన్నారు.దిల్‌సుక్ నగర్‌లోని కళాశాల ఆవరణలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు సాంప్రదాయక దుస్తులను ధరించి రంగు రంగుల పూలతో సుందరంగా బతుకమ్మలను పేర్చి,ఆటపాటలతో సందడి చేసూనత బతుకమ్మ ఉత్సవాలను పెద్ద ఎత్తున జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంతో విద్యార్థులకు పండుగలు,వాటి విశిష్టత,ప్రాధాన్యత గురించి విద్యార్థులకు అవగాహన కలుగుతుందన్నారు.విద్యార్థులకు పాఠ్యాంశాలకు బోధించడంతో పాటు పలు అంశాల గురించి వివరిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ,అధ్యాపకులు,విద్యార్థులు పేర్కొన్నారు.

### హాస్టల్ బిల్లును వెంటనే విడుదల చేయాలి : మహేష్ కుమార్



కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టికి వినతిపత్రం అందజేస్తున్న మహేష్ కుమార్,తదితరులు

మలక్‌పేట అక్టోబరు4,ప్రభాతవార్త : పెండింగ్‌లో ఉన్న హాస్టల్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేష్ కుమార్ పేర్కొన్నారు.ఈ మేరకు అసోసియేషన్ సభ్యులతో కలిసి నగర కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టికి వినతిపత్రాన్ని అందజేశారు.రెండు సంవత్సరాల నుంచి అద్దె భవనాల బిల్లులు,పలు నెలలుగా మేస్ చార్జిలు ,వర్కర్ల జీతాలు చెల్లించపోవడంతో హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.సకాలంలో మేస్ చార్జీలు,హాస్టల్ భవనాల కిరాయిలు,వర్కర్ల జీతాలు విడుదల చేయాలని పేర్కొన్నారు.వెంటనే కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆయన వివరించారు.

### నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు : కార్పొరేటర్



బోర్‌వెల్ తవ్వకాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్. అక్టోబరు 4 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్‌లోని బస్తీలలో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి అన్నారు. సింగరేణి కాలనీలో నీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని మూడు బోర్‌వెల్స్ తవ్వకాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో పేదలు నివసించే బస్తీలలో కనీస సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, బస్తీవాసులు రవి, మాతు, ధర్మి, భీమ్లా, నర్సింహా, గోపాల్, బాలు, దశరథ్, దేవ్‌జి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో శ్రీ విజయదుర్గా మాత

**సైదాబాద్. అక్టోబరు 4 ప్రభాతవార్త:** సైదాబాద్ మాతా మైదానంలో కొలువుదీరిన శ్రీ విజయదుర్గా మాత శుక్రవారం శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



పూజలు నిర్వహిస్తున్న నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ

### పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ : చిలుక



కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న చిలుక మధురఉపేందర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని దేవాలయాలు, పార్కుల సిబ్బందికి, పారిశుద్ధ కార్మికులకు చిలుక దంపతులు నివాసంలో శుక్రవారం చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయ దశమి వేడుకలు భవిష్యదలతో జరుపుకోవాలని అన్నారు.

## మూసీ అభివృద్ధి పేరుతో పేదల జోలికి రావద్దు : సిపిఎం

**ఉప్పల్, అక్టోబరు 4 ప్రభాతవార్త :** మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్ల జోలికి వస్తే సహించేది లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య పేర్కొన్నారు.ఈ మేరకు శుక్రవారం రామంతాపూర్ భగాయత్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో పార్టీ కేంద్ర కమిటి సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి పి.సత్యం తదితరులతో కలిసి పర్యటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూసీ సుందరీకరణ పేరుతో లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టేందుకు సిద్ధం అయ్యిందని, పేద ప్రజలపై యుద్ధం ప్రకటించడం సబబు కాదన్నారు. పేదల ఇల్లు కూలుస్తామంటే చూస్తూ ఊరుకోమని, దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకుని వస్తామన్నారు. మూసీ రివర్ డెవపల్‌మెంట్ కార్యచరణలో ముందు కాలుష్యంపై శ్రద్ద తీసుకోవాలని, కాలుష్యం నుంచి రక్షించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ భూములు అమ్ముకుని పేదలు ఇక్కడ నివాసం ఉంటున్నారని, ఇక్కడ ఉన్న వీరు ఇళ్లను కూల్చివేస్తే ఎలా అన్ని ఆయన ప్రశ్నించారు. జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లను జీవనోపాధి కోసం వచ్చి ఇక్కడ నియమించుకున్నారని, వారిని భయభ్రాంతులకు గురి చేయడం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.వెంకటేష , జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.వినోద, జె.చంద్రశేఖర్, ఉప్పల్ సిపిఎం కార్యదర్శి జె.వెంకన్న, నాయకులు వై.వెంకటేశ్వర్లు, భీష్మాచారి, శేషు పద్మ, లలిత నాగరాజు, స్వామి, ఊర్మిళ, అంజనేయులు, వెంకటస్వామి, జంగయ్య, శ్రీనివాసులు, సబిత, సృజన, యాదయ్య, కాలనీ నేతలు ఇలిటం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటిస్తున్న సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య తదితరులు

### చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తాం : ఐఐసీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**కుషాయిగూడ, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ఐసీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పేర్కొన్నారు.గురువారం చర్లపల్లి డివిజన్‌లోని సిరిగార్డెన్‌లో కాప్రా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి తెలంగాణ ఐఐసీసీ చైర్మెన్ నిర్మలజగ్గారెడ్డి గారితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై నూతన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలు అభివృద్ధి చెందే విధంగా తమ ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుంది పరిశ్రమలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం పురోగతి చెందుతుందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఇండస్ట్రియల్ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నూతన అధ్యక్షులుగా దుర్గం యాదయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కషువజ్జుల విద్యాసాగర్ చారి, కోశాధికారి చింతోజు దామోదరచారి., ఉపాధ్యక్షులు మచ్చ అశోక్ గౌడ్ ,జాయింట్ సెక్రెటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాగం రాజేష్ రెడ్డి లుప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుభాస్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,పావని రెడ్డి, టి ఐ ఎఫ్ ప్రెసిడెంట్ సుధీర్ రెడ్డి, గోపాల్ రావు, కనకరాజు గౌడ్, తిరుపతిరావు, కశ్యల వేణు చారి, కలకొండ మధుసూదనాచారి, ప్రసాద్ ఏఐఏఐఏ కమిషనర్ ప్రభాకర్ , పుప్పాల లక్ష్మీకాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



చిన్న తరహా పరిశ్రమల నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఐఐసీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఎమ్మెల్యే

## బడంగ్‌పేట్‌లో ఘనంగా స్వర్గీయ ఇంద్రారెడ్డి జయంతి

**సరూర్‌నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో శుక్రవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హోం, విద్యాశాఖల మాజీ మంత్రి స్వర్గీయ పట్లోళ్ళ ఇంద్రారెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బడంగ్‌పేట్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్‌కు చెందిన నాయకులు, కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులతో పాటు పలువురు ఇంద్రారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలితో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు. పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి పెద్దబావి ఆనందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు భీమిడి జంగారెడ్డి, గుర్రం వెంకట్‌రెడ్డి, పెద్దబావి మహేందర్‌రెడ్డి, జెనిగె శ్రీనివాస్ యాదవ్, గీత తదితరులు పాల్గొన్నారు.

**కౌకుంట్లకు తరలిన మీర్‌పేట్ నాయకులు**

కాగా ఇంద్రారెడ్డి స్వగ్రామం చేవెళ్ళ కౌకుంట్లలో జరిగిన ఇంద్రారెడ్డి జయంతి కార్యక్రమానికి మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన జిల్లెలగూడ వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ డైరెక్టర్ మాదరి రమేష్ ఆధ్వర్యంలో అనిల్‌గౌడ్, జిల్లా విజయ్, శ్యామ్ తదితరులు తరలివెళ్ళారు. అక్కడా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బిఆర్ఎస్ ఇంఛార్జి పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డిలతో కలిసి ఇంద్రారెడ్డికి నివాళులర్పించారు.



ఇంద్రారెడ్డికి నివాళులర్పిస్తున్న రాంరెడ్డి, ఆనంద్‌రెడ్డి, అర్జున్, జంగారెడ్డి, శ్రీనివాస్ యాదవ్ తదితరులు

### వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : పవన్



వైద్య శిబిరంలో పాల్గొన్న పవన్‌కుమార్, జంగారెడ్డి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సరిగా చేసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ తెలిపారు. కొత్తపేట తెలంగాణ పార్క్‌లో విమెక్ లెన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించగా కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ శిబిరంలో పలువురికి వైద్యులు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి, మంచి రాజేష్, రాకేష్‌యాదవ్, శ్రవణ్, రైక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం:ఎమ్మెల్యే



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహానిధి పేదలకు వరం అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో ఆస్పత్రిలో చికిత్స పొందిన కుటుంబాలకు ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీయం సహాయనిధి దోహదపడుతుందని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయనిది అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సదానంద్‌రెడ్డి,జగదీష్ యాదవ్, భైర శంకర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

### విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం

**సరూర్‌నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** మీర్‌పేట్‌లోని శ్రీ గాయత్రీ సేవా సంఘం ఆధ్వర్యంలో పేద బ్రాహ్మణ విద్యార్థులకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా సంఘం కార్యవర్గం వారు సంఘం సర్వసభ్య సమావేశంలో పలువురు విద్యార్థులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సీతంరాజు శివరామ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శుద్ధపల్లి శ్రీనివాస ప్రసాద్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ రిక్షాల పంపిణీ

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో చెత్త తొలగించడానికి నూతన రిక్షాలు, ట్రాలీలను కార్మికులకు పంపిణీ చేశారు. సరూర్‌నగర్ సర్కిల్ ఉపకమిషనర్ సుజాత, కార్పొరేటర్ రంగా నర్సింహాగుప్తా చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరిగింది.

### మూసి నిర్వాసితులకు పట్టాలు పంపిణీ



మూసారంబాగ్ సాయిలు హాట్స్‌లో వివరాలను సేకరిస్తున్న తహసీల్దార్ జయ శ్రీ తదితరులు

**మలక్‌పేట అక్టోబరు4,ప్రభాతవార్త :** మూసారంబాగ్ డివిజన్ పరిధిలోని మూసి తీర ప్రాంత నిర్వాసితులకు శుక్రవారం పట్టాలు పంపిణీ చేశారు.అజయ్ హాట్స్‌లో 18మందికి సాయిల్ హాట్స్‌లో 13మందికి డబుల్ బెడ్ రూమ్ పొజిషన్ సర్టిఫికెట్లు అందజేయగా వారు తమ నివాసాలను ఖాళీ చేసి జియాగూడకు వెళ్లినట్లు సైదాబాద్ రెవెన్యూ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా సాయిలు హాట్స్‌లో మొదట మార్కింగ్ చేసిన నివాసాలు కాకుండా మరికొన్ని కొత్తగా వేసిన గుడిసెలకు మార్కింగ్ చేశారని దీనిపై స్థానికులు అధికారులను ప్రశ్నించారు.దీంతో అక్కడ గందరగోళ పరిస్థితి ఏర్పడింది.కూల్చివేడానికి మార్కింగ్ చేశామని అధికారులు పేర్కొనగా ,స్థానిక నాయకులు డబ్బులు తీసుకుని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇప్పిస్తామని మార్కింగ్ చేయించారని స్థానిక ప్రజలు అధికారులతో వాగ్వివాదానికి దిగారు.దీంతో పోలీసులు వారికి నచ్చచెప్పి అక్కడి నుంచి పంపించారు.దీంతో వివాదం సద్దుమణిగింది.



సైదాబాద్‌లోని జీవనజ్యోతి సంఘం శ్రీ జయ దుర్గా మాత అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ గాయత్రిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.



కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలోని శ్రీ సరస్వతి దేవి అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ గాయత్రిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.



అష్టలక్ష్మి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదిలక్ష్మీ అమ్మవారి అలంకరణతో దర్శనమిచ్చారు. సన్నజాజి పుష్పాలతో అర్చన చేశారు. అనంతరం శేషవాహన సేవ కార్యక్రమం నిర్వహించారు.

### ప్రత్యంగిరా అమ్మవారికి మల్‌రెడ్డి పూజలు



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** ఆర్కేపురంలోని శ్రీప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలోని అమ్మవారికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం సెక్రెటరీ మునిపల్లి శ్రీనివాసరావు రంగారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల దేవాలయం కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, ఎన్ఎస్‌యుఐ శివ తదితరులు పాల్గొన్నారు.

### ఎల్లమ్మ దేవి ఆలయంలో దేవి నవరాత్రోత్సవాలు

**వనస్థలిపురం అక్టోబరు4, ప్రభాతవార్త :** వనస్థలిపురం ఎన్జీఓస్ కాలనీలో ఎల్లమ్మ దేవి ఆలయంలో శ్రీ దేవి నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు గులాబీ రంగు చీరలో శ్రీ బాలత్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయని భక్తులు విశేషంగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వనపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆలయంలో ప్రతి అమావాస్య రోజు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ వివరించారు.



### పాత కమిటీనే కొనసాగించాలని నిర్ణయం



సమావేశమైన గ్రామ ముఖ్యులు, ఆలయ ఛైర్మన్ కొలన్ కృష్ణారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** బాలాపూర్ గ్రామంలోని అతి పురాతనమైన చారిత్రక శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయాన్ని అభివృద్ధిపరంగా తీర్చిదిద్దుతున్న ఆలయ కమిటీ ఛైర్మన్ కొలన్ కృష్ణారెడ్డిని అదే విధంగా ఆయన సారథ్యంలోని కార్యవర్గాన్ని కొత్త కమిటీ ఎన్నికయ్యే వరకు కొనసాగించాలని గ్రామ ముఖ్యులు నిర్ణయించారు. ఆలయ కమిటీ కాల పరిమితి శుక్రవారంతో ముగిసిన నేపథ్యంలో ఆలయంలో గ్రామ ముఖ్యులు, ఛైర్మన్‌తో పాటు పలువురు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ తరపున ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటయ్యే వరకు పాత కమిటీనే కొనసాగించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. అయితే వచ్చే దసరా, దీపావళి పర్వదినాలను ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో చిగిరింత నర్సింహారెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, ఎర్ర జైహింద్ కుమార్, టేకుల మాణిక్‌రెడ్డి, కళ్లెం మల్లారెడ్డిపన్నాల రాజేందర్‌రెడ్డి, టేకుల శశిధర్‌రెడ్డి, కళ్లెం విష్ణువర్థన్‌రెడ్డి, తూళ్ళ నరహరిగౌడ్ పాల్గొన్నారు.

### మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు



ఉప్పల్ మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు దృశ్యం.

**ఉప్పల్, అక్టోబరు 4 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో బతుకమ్మ, దసరా ఉత్సవాల సందర్భంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సాహితి శిష్య బృందం ఆధ్వర్యంలో భరత నాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పాంజలి, గణపతికౌతం, మూషిక వాహన, రంజని, చక్కని తల్లికి, హరివరసం, లల్లి శ్రీకృష్ణయ్య, అయిగిరి నందిని, ముద్దుగారే యశోధ, తశుక్లమ్ భరదరం, తిల్లాన అంశాలను ప్రదర్శించారు. కళాకారులు రెహ్మా, ప్రణవి,తన్వి, దామిత, విభాసుస్వర, హింవీక, శాన్వి, తేజశ్రీ, మోక్ష తదితరులు తమ ప్రదర్శనలతో మెప్పించారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మలతో ఆటలు ఆడిపాడారు.

### అల్మాస్‌గూడలో ఘనంగా దుర్గామాత పూజలు



పూజలు నిర్వహిస్తున్న బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** శ్రీదేవి శరన్నవ రాత్రి మహోత్సవాల సందర్భంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడలో ఏర్పాటు చేసిన మండపంలో ప్రతిష్టించిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, రామిడి మంజుల కృష్ణారెడ్డి దంపతులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గా మాతకు పూజలు చేశారు.

### రామంతాపూర్ భగాయత్ కాలనీలలో కమిషనర్ పర్యటన



రామంతాపూర్‌లో సమస్యలు పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్, కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 4 ప్రభాతవార్త :** రామంతాపూర్ భగాయత్ కాలనీలలో శుక్రవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిసి అంజనేయులు తదితరులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మాట్లాడుతూ భగాయత్ పరిధిలోని కాలనీలను త్వరలోనే జిహెచ్‌ఎంసిలో విలీనం చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భగాయత్ పరిధిలోని బాలకృష్ణనగర్, వెంకటసాయినగర్, అన్నపూర్ణకాలనీ, సాబేరా కాలనీ, సత్యనగర్, లక్ష్మి శ్రీకాంత్‌కాలనీ అభివృద్ధి చేయాలని కార్పొరేటర్ సూచించారు. గతంలోనే ఈకాలనీల సమస్యలపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,ఎంపి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. కాలనీ అభివృద్ధికి జోనల్ కమిషనర్ సహకారం అందిస్తామని తెలిపినట్లు ఆమె తెలిపా రు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు, బిజెపి నేతలు పాల్గొన్నారు.

### బిజెపి సభ్యత్వ నమోదుకు అపూర్వ స్పందన : శ్రీవాణి



రామంతాపూర్‌లో బిజెపి సభ్యత్వ నమోదులో పాల్గొన్న బిజెపి ఇంచార్జీ సదానంద్, కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 4 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో బిజెపి సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి మంచి స్పందన ఉందని బిజెపి జిల్లా ఇంచార్జీ సదానంద్ ముదిరాజ్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బిజెపి సభ్యత్వ నమోదు చేపట్టారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బిజెపితోనే దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉందని తెలిపారు. అయోధ్యలో రామ మందిరం, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ బిల్లు, మహిళా బిల్లు, కామన్ సివిల్ కోడ్ వంటి ఎన్నో అంశాలను అమలు చేశారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా చేపట్టిన సభ్యత్వం విజయవంతంగా సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ఇంచార్జీ రేవు నరసింహ, కార్యదర్శి ఉలుగొండ నారాయణదాసు, వేముల తిరుపతయ్య పాల్గొన్నారు.

### ఉప్పల్ స్వరూప్‌నగర్ అమ్మవారి మండపం వద్ద పూజలు



ఉప్పల్ స్వరూప్‌నగర్‌లో అమ్మవారి మండపం వద్ద పూజలు చేస్తున్న బొమ్మిడి వినోద్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 4 ప్రభాతవార్త :** ఉప్పల్ స్వరూప్‌నగర్‌లో బొమ్మిడి వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం స్థానికులను ఎంతో ఆకట్టుకుంటోంది. అమ్మవారి మండపం వద్ద ప్రతి రోజు అమ్మవారిని వివిధ అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా గత రెండు రోజులుగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బొమ్మిడి వినోద్‌రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఉప్పల్‌లో అమ్మవారి మండపం ఏర్పాటు చేస్తున్నామని, సుమారు రూ.40లక్షలు వెచ్చించి రహదారుల వెంట రంగురంగుల విద్యుత్ దీపాలు, ప్రత్యేక అలంకరణలు చేపట్టినట్లు తెలిపారు. అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా ముంబయి నుంచి తయారు చేయించి తీసుకుని వస్తామని, అనంతరం నిమజ్జనం చేస్తామని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజు హోమాలు, అర్చనలు, ఇతర పూజా కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి నేతలు పాల్గొన్నారు.

### నిరుపేద ఎంబీబీఎస్ విద్యార్థికి అండగా ఎమ్మెల్యే బీఎల్‌ఆర్



నీట్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

**నాచారం, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** నాచారం రాఘవేంద్రనగర్‌కు చెందిన నిరుపేద విద్యార్థి ఎండి. ఒమర్ ఫరూక్ ప్రతిష్టాత్మక నీట్‌లో స్టేట్ ర్యాంక్ వరించింది. నిరుపేదకుటుంబం కావడంతో సదరు విద్యార్థి ఆర్థిక స్థితిగతులు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేకర్ ద్వార తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అతనికి ఎంబీబీఎస్ చదువుకునేందుకు అయ్యే ఖర్చులను తాను భరిస్తానని బరోసానిచ్చారు. ఎంబీబీఎస్‌తో పాటు ఎండి అయ్యే ఖర్చును కూడా తాను భరిస్తానని వారి కుటుంబానికి హామినిచ్చారు. అనంతరం విద్యార్థి ఒమర్ ఫరూక్‌ను ఎమ్మెల్యే శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, అజ్మీరా తధితరులు పాల్గొన్నారు.

### నాదర్‌గుల్ డిపిఎస్ స్కూల్‌లో నేషనల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం



హ్యాండ్ బాల్ పోటీలను ప్రారంభించిన ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**సరూర్‌నగర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలంలోని నాదర్‌గుల్‌లోనున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో 38వ సబ్ జూనియర్ బాలుర నేషనల్ హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్-2024 పోటీలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మల్కా యశస్వి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్‌తో కలిసి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ బిజెపి కన్వీనర్ యెల్మేటి దేవేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు తోట శ్రీధర్‌రెడ్డి, గూడెపు ఇంద్రసేన, నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, మాజీ సర్పంచ్ రామోజీ శ్రీశైలంచారిలతో పాటు రచ్చ లక్ష్మణ్, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.